ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు 'ప్రభాత ఉదయం' హోలీ శుభాకాంక్షలు

ఎం. దామోదర్ రెడ్డి
- మేనేజింగ్ డైరెక్టర్, ప్రభాత ఉదయం

సంపుటి: 1 | సంచిక: 349 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 25 మార్చి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో కాసాని పాత్ర ఎంతో ఉంది

జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపిస్తే బిసిల వాణి పార్లమెంటులో వినిపిస్తారు

చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలపై మహేశ్వరం, బీఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపు

కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా రెడ్డి

మహేశ్వరం, మార్చి 24 (ప్రభాత ఉదయం):చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల సన్నాహాక ప్రక్రియలో భాగంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రాజేంద్రనగర్,చేవెళ్ల ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి,యెగ్గే మల్లేశం,దయనంద్ గుప్తా,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి,చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ప్రజలతో మమేకం అయిన ఒక మంచి వ్యక్తి...జడ్పీ చైర్మన్ గా,ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి సేవ చేశారని,బడుగు బలహీన వర్గాల గొంతుకగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పార్లమెంట్ లో వినిపించేలా చేద్దాం అన్నారు.96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరి ఐక్యతకు పాటు పడ్డారని కొనియాడారు.నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుత ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లారని,నాడు ఈ ప్రాంత ప్రజలకు తెలియని రంజిత్ రెడ్డిని కేసీఆర్ చెప్పారని ఎంపీగా గెలిపించుకున్నామని,రెండు సార్లు బీఆర్ఎస్ కారు గుర్తుతో గెలిచిన వారు ఇపుడు మనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారికి ఈ ప్రాంత ప్రజలు ఓటుతో సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఇటీవలి అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో కేసీఆర్ నామరూపాలు లేకుండా చేస్తాన్నారని కానీ తెలంగాణ పదం వినిపిస్తే చాలు అందులో అందరికీ కేసీఆర్ కనిపిస్తారన్నారు.కేసీఆర్ పేరు లేకుండా చేస్తామంటే మొన్న ముఖ్యమంత్రి ప్రారంభించిన బైరాముల్ గూడ ఫ్లై ఓవర్,ఇతర ఫ్లై ఓవర్లు లేకుండా చేస్తారా?,కాళేశ్వరం కులుస్తారా.... రైతు బంధు,రైతు భీమా బంద్ చేస్తారా....అని ప్రశ్నించారు చేవెళ్ల పార్లమెంట్ లో బీఆర్ఎస్ ..మిగతా 2లో

రైతులను మోసం చేశారు

'రాజకీయ పార్టీల కోసం కాదు రైతుల కోసం గేట్లు తెరవాలి'

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు

జనగామ, మార్చి 24 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్ రెడ్డి గేట్లు తెరవాల్సింది రాజకీయ పార్టీల కోసం కాదని.. రైతుల కోసం తెరవాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్లో చేర్చుకోవడానికి సీఎం వాళ్లింటికి వెళ్తున్నారని.. రైతులు చచ్చిపోతుంటే మాత్రం పరామర్శించడానికి వెళ్లడం లేదని మండిపడ్డారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పల మండలం చింతాబాయి తండాలో ఆదివారం పర్యటించిన బీఆర్ఎస్ నేతల బృందం ఎండిన పంటలను పరిశీలించింది. హరీష్ రావుతో పాటు మాజీ మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యేలు పంటలు పరిశీలించి అన్నదాతల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో నీళ్లు రాక బోర్లకు నీళ్లు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు వారితో ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల్లో ఎన్ని బోర్లు వేసినా నీళ్లు పడలేదని.. తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల బాధలను చూస్తుంటే గుండె కదిలిపోతోందని హరీష్ రావు అన్నారు. నీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని.. ఒక్కో రైతు నాలుగైదు బోర్లు వేసి అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.25 వేలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్, మంత్రులు హైదరాబాద్ లో రాజకీయాలు మానుకొని గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే ఛలో సచివాలయానికి పిలుపు నిస్తామని హెచ్చరించారు. గోదావరి నదిలో నీళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతులకు అందించలేక చేతులెత్తేసిందని హరీష్ రావు ఎద్దేవా చేశారు. 'ఆరు గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను, కౌలు రైతులను మోసం చేసింది. డిసెంబర్ 9న రూ.2 లక్షల మాఫీ చేస్తామని హామీ ఇచ్చి వంద రోజులు దాటినా నెరవేర్చలేదు. రైతుబంధు కింద రూ.15 వేలు ఇస్తామని మోసం చేశారు. గతంలో మేమిచ్చిన రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలువలకు పుష్కలంగా నీళ్లు వచ్చాయి. కాంగ్రెస్ వచ్చాక నీళ్లు లేవు, కరెంటు లేదు. మోటార్లు కాలిపోతున్నయి. ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నయి. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. వడగండ్ల వానలో లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగింది. అయినా సీఎం రైతులను పరామర్శించిన పాపాన పోలేదు. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే అన్నదాతలు ఆత్మస్థైర్యం కోల్పోతారు. కాంగ్రెస్ హామీ ప్రకారం వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనాలి. బోనస్ ఇవ్వకుండా పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్కు లేదు. ప్రభుత్వం ఆదుకోకపోతే భారీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం.' అని హరీష్ రావు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 24(ప్రభాత ఉదయం): తెలంగాణరాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అన్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్తవర్ణ రంగుల శోభను నింపుతాయని అభిప్రాయపడ్డారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ పండుగ దేశమంతటా కొత్త మార్పునకు శ్రీకారం చుడుతుందని అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

విష్ణువర్ధన్ రెడ్డికి పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, చిత్రంలో ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

బిజెపి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

బిజెపిలో చేరిన షాద్ నగర్ నేత "పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి"

మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని డీకే అరుణ తదితరుల హాజరు

నరేంద్ర మోడీని మళ్లీ ప్రధానిని చేయడమే లక్ష్యం:షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్ నగర్,మార్చి 24(ప్రభాత ఉదయం): భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ప్రధానమంత్రి మోడీని మరోసారి ప్రధానమంత్రిగా చేసేందుకు కార్యకర్తలు,నాయకులు ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు,కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.ఆదివారం బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు,పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని డీకే అరుణ సమక్షంలో బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400కు పైగా పార్లమెంటు సీట్లను సాధించి దేశవ్యాప్తంగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు.ప్రతి ..మిగతా 2లో

బిఆర్ఎస్ ఎంపీ సంతోష్ కుమార్‌పై కేసు నమోదు

హైదరాబాద్, మార్చి 24 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ నేత జోగినపల్లి సంతోష్‌కుమార్‌పై కేసు నమోదైంది. నవయుగ కంపెనీ ప్రతినిధుల ఫిర్యాదుతో కేసు నమోదైంది. బంజారాహిల్స్ రోడ్‌నం.14లో భూకబ్జా చేశారంటూ కేసు నమోదు అయ్యిందిఫోర్జరీ డ్యాకుమెంట్లతో భూ కబ్జాకు పాల్పడ్డారని కేసు నమోదు చేశారు.నవయుగ కంపెనీ ప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంతోష్‌తో పాటు మరో వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.సర్వే నంబర్ 129/54లో 1350 చదరపు గజాల స్థలాన్ని నవయుగ సంస్థ కొనుగోలు చేయగా,నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆ స్థలం కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారని ఈనెల 21న కంపెనీ ప్రతినిధి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.దీంతో 400,471,447,120బి రెడ్‌విత్ 34ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.



వందల మంది ఫోన్లు ట్యాప్

కాల్ రికార్డింగులన్నీ ఆ నేతకు ఫార్వర్డ్

రిమాండ్ రిపోర్టులో దిమ్మతిరిగే నిజాలు

హైదరాబాద్, మార్చి 24 (ప్రభాత ఉదయం): తెలంగాణలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో దిమ్మతిరిగిపోయే నిజాలు బయటపడుతున్నాయి. ఇప్పటికే ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు విచారించగా.. వాళ్లు వెల్లడించిన సంచలన విషయాలను పోలీసులు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ అయిన ముగ్గురు అధికారులు కూడా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు చెప్తేనే చేశామని వెల్లడించినట్టు రిపోర్టులో పేర్కొన్నారు. అయితే.. ప్రణీత్ రావును ఏడు రోజుల కస్టడీకి తీసుకున్న పోలీసులు ఈ కేసుకు సంబంధించిన పలు కీలక విషయాలు రాబట్టినట్టు తెలుస్తోంది. "ప్రభాకర్ రావు చెప్తేనే ఫోన్ ట్యాపింగ్ చేశా. పలు సందర్భాల్లో భుజంగరావు తిరుపతన్న ఇచ్చిన నెంబర్లను టాప్ చేశాను. ఎన్నికల సమయంలో వందల మంది రాజకీయ నేతల ఫోన్లు టాప్ చేశాం. రాజకీయ నేతల కదలికలు నిధుల సమీకరణపై దృష్టి పెట్టాం. పలువురు రాజకీయ నేతల ఫోన్లతో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశాం. రాష్ట్రంలోని వ్యాపారవేత్తలతో పాటు .మిగతా 2లో

బిజెపికి 370 సీట్లు

ప్రతి బూత్‌లో 370 ఓట్లు: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 24(ప్రభాత ఉదయం):రాష్ట్రంలో 17 స్థానాలు కాంగ్రెస్ గెలవదని..ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాలేరని రాష్ట్ర బిజెపి చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. పదాధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 370 సీట్లు..ప్రతి పోలింగ్ బూత్లో 370 ఓట్లు బి జె పి కి వచ్చేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు.ఏప్రిల్ 6న రాష్ట్రంలోని ప్రతి బూత్లో బీజేపీ టిఫిన్ బైటక్ నిర్వహించాలని సూచించారు.

కొత్వాల్ గూడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామిని దర్శించుకున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కస్తూరి నరేంద్ర ముదిరాజ్

రాజేంద్రనగర్,మార్చి24(ప్రభాత ఉదయం):శంషాబాద్ మండల్ కొత్వాల్ గూడా గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా కొత్వాల్ గూడా గ్రామ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పాల్గొని మల్లన్న స్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్,ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్ కుమార్,శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజయ్ యాదవ్,శంషాబాద్ మండల,మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ను సన్మానించిన ఆలయ కమిటీ

రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజును సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ఎంపీ అసదుద్దీన్ కారుపై రూ.10,485 పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు

హైదరాబాద్,మార్చి 24(ప్రభాత ఉదయం):హైదరబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వినియోగిస్తున్న కారుపై రూ.10,485 పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు ఉన్నాయి.టీఎస్11ఈవీ 9922 నంబరు డిఫెండర్ వాహనంపై 2021 నుంచి ఇవి పెండింగ్‌లో ఉన్నాయి.2021 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం రెండు సార్లు చలాన్లు రాయితీపై చెల్లించేందుకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.ఔటర్ రింగ్‌రోడ్డుపై ఓవర్ స్పీడ్‌తో వెళ్లడంతో ఎంపీ వాహనంపై ఈ చలాన్లు విధించినట్టు తెలుస్తోంది.

రాజేంద్రనగర్ నియోజక వర్గంలో 6 లక్షలు దాటిన ఓటర్లు

పార్లమెంట్ ఎన్నికల్లో మరింత పెరిగే అవకాశం

రాజేంద్ర నగర్,మార్చి24(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 6 లక్షలు దాటింది.అసెంబ్లీ ఎన్నికల సమయంలో 5.80 లక్షలు ఉండగా తాజాగా 6,01,412 మందికి చేరింది.శాసనసభ ఎన్నికల నుంచి ఇప్పటివరకు సుమారు 20 వేల ఓటర్లు కొత్తగా పెరిగినట్లు అధికారులు తెలిపారు.ఓటు నమోదుకు ఏప్రిల్ 15 వరకు అవకాశం ఉండటంతో మరిన్ని పెరిగే అవకాశం ఉందని,18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అధికారులు చెప్పారు.

హోలీ పండుగను సాంప్రదాయాలతో నిర్వహించుకోవాలి

జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి

వనపర్తి, మార్చి24(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా ప్రజలకు పోలీసు వ్యవస్థ తరపున జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని ఎస్ పి సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సురక్షితమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటి కార్యక్రమాలను యువత మానుకోవాలని సూచించారు.

బిజెపి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి...

గ్రామం ప్రతి పట్టణం ప్రతి మండలం జిల్లా ఇలా అన్ని ప్రాంతాల్లో కాషాయ జెండా రెపరెపలాడేలా చూసుకోవాలని సూచించారు.షాద్ నగర్ అసెంబ్లీలో బిజెపి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లను సాధించాలని విష్ణువర్ధన్ రెడ్డికి సూచించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి,డీకే అరుణ తదితరులు విష్ణువర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మోడీని ప్రధాని చేయడమే లక్ష్యం ..మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయడమే తన లక్ష్యమని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో అన్నారు.పార్టీ కార్యాలయంలో బిజెపిలో చేరిన సందర్భంగా ఆయన "నేడు ప్రతినిధి"తో మాట్లాడారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి పెద్ద ఎత్తున ఓట్లను సాధిస్తామని అన్నారు.పార్టీలోకి తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందని,పార్టీలో తనకు ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి,పార్లమెంటు అభ్యర్థిని డీకే అరుణ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తాను పార్టీకి కంకణ బద్ధుడనై పనిచేస్తానని హామీ ఇచ్చారు.పార్లమెంటు ఎన్నికల్లో డీకే అరుణ గెలుపు కోసం సర్వశక్తులను వడ్డుతానని విష్ణువర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.

వందల మంది ఫోన్లు ట్యాప్

మొదటి పేజీ తరువాయి...

సమాజంలో పేరు ఉన్న కొందరి ఫోన్లు కూడా టాప్ చేశాం. ఎన్నికల ఫలితాలు రోజు కూడా ప్రభాకర్ రావు చెప్పిన తీరుగానే వ్యవహరించాను." అని ప్రణీత్ రావు వెల్లడించినట్టు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఇక.. ట్యాపింగుకు సంబంధించిన మెయిన్ డివైస్‌ని పూర్తిగా ధ్వంసం చేశానని ప్రణీత్ రావు వెల్లడించారు. మొత్తం 17 కంప్యూటర్లలో ఉన్న హార్డ్ డిస్కులు అన్నింటినీ ధ్వంసం చేసినట్టుగా చెప్పారు. హార్డ్ డిస్కులు, ప్రధాన డివైస్‌ని కట్టర్‌తో ముక్కలు ముక్కలుగా కట్ చేశామని తెలిపారు. ముక్కలుగా చేసిన హార్డ్ డిస్కులు, డివైజ్‌లను తీసుకువెళ్లి మూసీ నదిలో పడేశామన్నారు ప్రణీత రావు. అంతేకాకుండా.. రెండు లాగర్ రూములలో ఉన్న డాక్యుమెంట్లు అన్నింటినీ తగలబెట్టేసామని ప్రణీత రావు పూసగుచ్చినట్టు చెప్పుకొచ్చారు. ఇక భుజంగరావు కూడా కీలక విషాలు వెల్లడించినట్టు పోలీసులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ కీలక నేత ఇచ్చిన నెంబర్లనే ట్యాప్ చేశామని భుజంగరావు తెలిపారు. బీఆర్ఎస్ నేత ఇచ్చే నెంబర్లను ఎప్పటికప్పుడు ప్రణీతరావుకి పంపించేవాళ్లమని.. ప్రణీత్ రావు ఇచ్చే సమాచారాన్ని తిరిగి బీఆర్ఎస్ కీలక నేతకు చేరేవేశామని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు చాలామంది రాజకీయ నేతల ఫోన్లను వారి కుటుంబ సభ్యుల నెంబర్లను ట్యాప్ చేశామని భుజంగరావు వెల్లడించినట్టుగా రిపోర్టులో పోలీసులు తెలిపారు. మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు ఇచ్చే నెంబర్లను ప్రణీతరావుకి ఇచ్చానని తిరుపతన్న తెలిపారు. హైదరాబాద్ సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు డీసీపీ షేర్ చేశారని.. ఆయన చెప్పిన నెంబర్లతో పాటు కొంతమంది కదిలికలను కూడా ట్రాక్ చేశామని చెప్పుకొచ్చారు.

నియామక పత్రం అందజేస్తున్న డిసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనూతన కమిటీ నియామకం

గౌరవ అధ్యక్షులు గా టి కృష్ణ, అధ్యక్షునిగా నల్ల సంజీవరెడ్డి నియామకం.

కూకట్‌పల్లి,మార్చి24 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులుగా టి.కృష్ణ, అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డి లు నియమకమయ్యారు. శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ కి, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నల్ల సంజీవరెడ్డి, కృష్ణ మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

చరిత్రను వక్రీకరించొద్దని మాత్రమే నేను చెప్పా

తెలంగాణ రాష్ట్ర సహకార మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్

నిజాం దుర్మార్గుడైతే గవర్నర్ హోదాతో భారత హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎందుకు నియమించారు..?

బిజెపి వాస్తవాలు మరిచి రాజకీయ ప్రయోజనం పొందేందుకు కుటిల యత్నాలు

తెలంగాణ రాష్ట్ర సహకార మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్

షాద్ నగర్,మార్చి24(ప్రభాత ఉదయం):ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నిజంగా అంత దుర్మార్గుడు అయితే ఆయన్ని రాజ్ ప్రముఖ గవర్నర్ హోదాతో ఆనాడు భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎందుకు నియమించారో సమాధానం చెప్పాలని బిజెపి నేతలను ప్రశ్నించిన తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్.బిజెపి నాయకులు కౌంటర్ గా ప్రకటనలు చేయడంతో ఆయన రెండవ సారి స్పందించారు.ఖాసిం రాజ్వి రజాకార్ల పేరుతో సాగించిన దాస్టీకాలను ఎవరూ సమర్థించడం లేదు అన్నది గుర్తెరగాలి.అదే సమయంలో రజాకార్లు అంటే కేవలం ముస్లింలు కాదు అందులో 70 శాతం మంది హిందూ రజాకార్లు అన్నది చారిత్రక సత్యం..చారిత్రక రైతాంగ సాయుధ పోరాటాన్ని మతాల మధ్యలో జరిగిన గొడవల్లా చిత్రీకరించడం తగదని బిజెపి నేతలకు హితవు పలికిన రాజవరప్రసాద్.వాస్తవ చారిత్రక ఆధారాలు,సాక్ష్యాలతో తాను బహిరంగ చర్చకు సిద్ధమని రాజావరప్రసాద్ సవాల్ విసిరారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న చేవెళ్ల టిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

మొదటి పేజీ తరువాయి...

పార్టీని గెలిపించి కేసీఆర్ కు బహుమతిగా ఇద్దాం అన్నారు. ఎమ్మెల్యేగా వచ్చిన మెజార్టీ కన్నా రెట్టింపు తో గెలిపించటానికి నలుగురు ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నామన్నారు.బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు అసత్య వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు.ఇరు పార్టీలు గ్యారంటీలతో సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయన్నారు.బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారు మాట్లాడుతూ....రానున్న ఎన్నికల్లో అందరి సహాయ సహకారాలు కావాలన్నారు.ఎంపీగా గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.గత ఎంతో కాలంగా ఈ ప్రాంత ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు.మీలో ఒకరిగా ఉంటూ చేవెళ్ల పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి,యెగ్గే మల్లేశం,దయనంద్ గుప్తాలు మాట్లాడుతూ...సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత,అన్నివర్గాలకు అప్పుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను బీఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో పేర్కొన్నారు.ఇప్పటివరకు ఎంపీగా అవకాశం ఇచ్చిన నేత ఎందుకు పార్టీ మారారో కూడా చెప్పలేదని విమర్శించారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఓటుతో తగిన బుద్ధి చెబుతరన్నారు.ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్యలు మాట్లాడుతూ...మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం అన్నారు.కష్టకాలంలో పార్టీని వదిలిపెట్టిన వారికి ప్రజలు ఓటుతో తీర్పు ఇస్తారన్నారు.పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ జిల్లెలగూడ సామ యాది రెడ్డి గార్డెన్ లో ఆదివారం జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,ముఖ్యంగా మేయర్,డిప్యూటీ మేయర్,వైస్ చైర్మన్లు,ఎంపీటీసీలు,మునిసిపల్ కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,సొసైటీ చైర్మన్లు,వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ మార్కెట్ చైర్మన్లు,మాజీ వైస్ చైర్మన్లు,మాజీ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఉప సర్పంచ్లు,మాజీ వార్డు సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మాజీ కో ఆప్షన్ సభ్యులు, గ్రామ, మండల,మునిసిపల్, కార్పొరేషన్, డివిజన్ల అధ్యక్షులు,కార్యవర్గాలు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గాలు,మాజీ రైతు బంధు సమితి నేతలు,ఉద్యమకారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్,సబితమ్మ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో భారీ చేరికలు

దేవరకద్ర,మార్చి24(ప్రధాన ఉదయం) దేవరకద్ర మండలం వెంకటయ్య పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీ, సర్పంచ్ రంగయ్య గౌడ్ , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నక్క రఘు ముదిరాజ్ , విశ్వేశ్వర్ రెడ్డి, శివ యాదవ్, రంగయ్య, గొల్ల నాగన్న యాదవ్ , చెన్నయ్య, బాలరాజు, ఆంజనేయులు ల తో పాటు 200 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు, బీజేపీ నుండి బంగారి శ్రీను, రాజు పలువురు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున (గ్రామ పార్టీ) భారతమ్మ, వీరేష్ తదితరుల ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా జియంఆర్ ఆహ్వానించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా) అమలు చేసిందని, గత నెల 27 వ తేదీన మరో రెండు గ్యారంటీలు (200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాలను) నెరవేర్చిందని ఇవే కాకా పేద, మధ్య తరగతి ప్రజల కళ సొంతింటి నిర్మాణంలో భాగంగా మరో (అయిదవ) గ్యారెంటీ పథకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి భద్రాది శ్రీ. రాముల వారి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు, త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలియజేశారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తామని జిఎంఆర్ తెలియజేశారు, అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.

బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

భూత్పూర్‌లో...

భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అమిస్తాపూర్ యాదవ సంఘం అధ్యక్షులు డోకూర్ శంకర్ , యాదవ సంఘం ముఖ్య నాయకులు దుబాయ్ కృష్ణయ్య, బత్తుల గోపాల్, గడ్డమీది యాదయ్య, బత్తుల శ్రీనివాసులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో దేవరకద్ర శాసనసభ్యులు జి. మధు సూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

రాజేంద్రనగర్ సర్కిల్‌లో కామ దహనాలు

శివరాంపల్లిలో కామ దహనం చేస్తున్న పడమటి శ్రీధర్ రెడ్డి

సత్సంగ్ విహార్‌లో....

హైదర్ గూడ బాబు జగ్జీవన్ రామ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం) : హోలీ పండుగను పురస్కరించుకొని Electricity సర్కిల్ లోని వివిధ బస్తీలలో శని, ఆదివారం రాత్రుల్లో కామ దహనాలు చేశారు. రాజేంద్రనగర్ , బుద్వేల్, శివరాంపల్లి, హైదర్ గూడ బస్తీలలో కామ దహనాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివరాంపల్లి, బుద్వేల్ ప్రాంతాలలో శనివారం రాత్రి కామ దహనాలు జరగగా, మిగతా ప్రాంతాలలో ఆదివారం రాత్రి చేశారు.

హైదర్ గూడ లో.....

రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సందర్భంగా కామ దహనాన్ని నిర్వహించారు . హోలీ పండుగ సందర్భంగా ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. బాలసుబ్రమణ్యం , దినకర్, శ్రీకాంత్ , శీను , రాజు, రక్షణ , లడ్డు , చిరు, భరత్, గిరి తదితరులు పాల్గొన్నారు.

సత్సంగ్ విహార్ లో...

పీడీపీ సమీపంలోని సత్సంగ్ విహార్ లో ఆదివారం రాత్రి డోల్ ఉత్సవ్ నిర్వహించారు. భక్తులు అశోక్ గిద్వానీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కామ దహనం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చర్చీలలో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు

ఈత మట్టలు చేత పట్టి పాటలు పాడుతున్న రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్

బైబిల్ సందేశాలను వివరిస్తున్న బ్రదర్ పి. జోబ్

ఈత మట్టలతో విశ్వాసులు

ఈత మట్టలతో...

సంగీతం వాయిస్తూ....

బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చర్చిలలో ఆదివారం మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . 2024 సంవత్సరాలకు పూర్వం ఏసుప్రభువును సిలువ వేయకముందు వారం ఆయన గాడిదపై ఎక్కి ఊరేగింపుగా వెళుతుండగా అప్పటి ప్రజలు హొసన్నా జయం ...హొసన్నా జయం ...అంటూ విజయ గీతాలు పాడడాన్ని గుర్తు చేసుకున్నారు. ఆదివారం చర్చిలలో ఈత మట్టలు చేత పట్టుకొని హొసన్నా జయం... హొసన్నా జయం ....అంటూ క్రైస్తవులు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ సంతోషంగా దేవుని మహిమ పరచారు. రాజేంద్రనగర్ మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, బ్రదర్ పి. జోబ్ లు బైబిల్ సందేశాలను అందజేశారు . యేసు ప్రభువు సిలువ వేయకముందు ఆదివారం చర్చిలలో మట్టల ఆదివారం నిర్వహించి ఆనాడు జరిగిన సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ప్రజలను రక్షించడానికి ఎంతో దీనస్థితిలో ఏసుక్రీస్తు భూలోకానికి వచ్చాడని గుర్తు చేశారు. మానవాళి పాప పరిహారార్థం యేసుక్రీస్తు భూలోకానికి వచ్చాడని మానవుల పాపాలన్నీ తన భుజాన మోసాడని గుర్తు చేసుకున్నారు. తనను నమ్ముకున్న ప్రజలకు నిత్య జీవం ఇస్తాడని తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న టి. అంజన్ కుమార్ గౌడ్

కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బుద్వేల్, మార్చి24(ప్రభాత ఉదయం): మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని టీఎల్ఎమ్ గార్డెన్స్ లో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జానర్ధన్ అధ్యక్షతన ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి , పార్టీ హైదరాబాద్ సెంట్రల్ ఇంచార్జి టి.అంజాన్ కుమార్ గౌడ్, సహా ఇంచార్జి దుగ్గల లక్ష్మి నారాయణ, రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రతి నాయకుడు సిద్ధంగా ఉండాలన్నారు. డివిజన్ బూత్ అధ్యక్షులు, బూత్ ఇంచార్జి లతో జరుగుతున్న ఈ సమావేశం రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు బూత్ కమిటి లను సిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టినదన్నారు. ఈ నెల 31వ తేదీన జరగబోయే రాజేంద్ర నగర్ అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుంచి దాదాపు 1000 మంది పాల్గొనే ల సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కి సంబందించిన సీనియర్ నాయకులు రావుల భాస్కర్ , సురేష్ ముదిరాజ్, జోగి రవి, జగన్, బుచ్చి రెడ్డి సంతు గౌడ్, బి.నర్సింహా, నవారు మురళిదార్ రెడ్డి, వుదుత లక్ష్మి, పండు యాదవ్, కొవ్వకుల బాబు, ఎల్ వీ రెడ్డి, మొహమ్మద్ మజహర్ ఉద్దిన్ , వల్లూరి శ్రీనివాస్, వినయ్ రెడ్డి, సీహెచ్ వెంకట రమణ, మధుసూధన్ రెడ్డి, డివిజన్ కి సంబందించిన బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంఛార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

రాహుల్ గ్రాండ్యూర్ అపార్ట్మెంట్లో ఘనంగా హోలీ వేడుకలు

కాముని దహనం చేసిన అపార్ట్మెంట్ వాసులు

రాజేంద్రనగర్, మార్చి24(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి లో గల రాహుల్ గాంధీ గ్రాండ్యూర్ అపార్ట్మెంట్ నివాసితులు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. అపార్ట్మెంటులో నివాసితులు ఆదివారం రాత్రి హోలీ పౌర్ణమి పురస్కరించుకొని పిడకలతో పేల్చిన కాముని దహనం చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జ్ఞానేశ్వర్ సన్మానిస్తున్న నాయకులు

జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను సన్మానించిన బుద్వేల్ కాంగ్రెస్ నాయకులు దేవదాసు గౌడ్

రాజేంద్రనగర్,మార్చి24(ప్రభాత ఉదయం):తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమితులైన దానిని పురస్కరించుకొని బుద్వేల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం మేరకు దేవదాస్ గౌడ్ స్వగృహంలో సన్మానించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్,దేవదాస్,కోరని శ్యామ్,దేవిడ్,శ్రీధర్,మహాత్మా,కోరని నరేందర్,ఏ నవీన్ కుమార్,ఏ పెంటయ్య గౌడ్,కే వినోద్ చారి,ఏం నరేష్ యాదవ్,సిఎచ్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం: కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

బండ్లగూడ, మార్చి24(ప్రభాత ఉదయం) క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డు మున్సిపల్ కార్పొరేటర్ పద్మావతి పాపాయి యాదవ్ అన్నారు. ఆదివారం బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ లో నూతన వినోదాత్మక బాక్స్ క్రికెట్ కోర్టు ను కార్పొరేటర్ పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి , కాలనీ ప్రెసిడెంట్ కిషోర్ రెడ్డి ,వ్యవస్థాపక మిత్రులు , కాలనీ ముఖ్యుల పాల్గొన్నారు.

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో గల ఏడో వార్డులో క్రికెట్ గ్రౌండ్ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు టి అంజన్ కుమార్

చేవెళ్లలో కమలం వికసించటం ఖాయం

బిజెపి రాష్ట్ర నాయకులు టి అంజన్ కుమార్

మణికొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు సి బీరప్ప ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం

రాజేంద్ర నగర్,(ప్రభాత ఉదయం): చేవెళ్లలో కమలం వికసించటం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు టి అంజన్ కుమార్ ఆదివారం మణికొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు సి బీరప్ప ఆధ్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ... బూత్ స్థాయిలో ప్రతి బూతుకు 370 ఓట్లు బిజెపికి పడే విధంగా పార్టీ శ్రేణులు ఓట్లను చైతన్యం చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి వివరించాలని,కొత్త ఓటర్ ప్రతి పోలింగ్ బూతులలో నమోదు చేయాలని చర్చించడం జరిగినది.ప్రతి పోలింగ్ బూతులలో ప్రముఖుని నియమించాలని కోరడం జరిగినది.ఈ సమావేశంలో వివిధ కాలనీ నుండి మహిళలు సభ్యత్వం తీసుకొని బిజెపి పార్టీలో చేరడం జరిగినది.ఈ విస్తృత స్థాయి సమావేశానికి ఇన్చార్జిగా వై.శ్రీధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా నాయకులు జోగి రవి

విచ్చేసినారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నవారు .టి అంజన్ కుమార్ గౌడ్ సెంట్రల్ జిల్లా ఇంచార్జ్,మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండ కల నరేందర్ రెడ్డి,ఎస్ సి మోర్చా రాష్ట్ర నాయకులు సత్యనారాయణ,కౌన్సిలర్స్ శ్రీకాంత్ స్వామి,వందన,శ్వేతా,కో ఆప్షన్ మెంబర్స్ సిద్ధప్ప,లక్ష్మీ,జిల్లా నాయకులు రాఘవ రెడ్డి,ఇందిరా,శంకర్ సింగ్,నాయకులు వేణు,నర్సింగ్ రావు,శ్రీనివాస రెడ్డి,నరసయ్య చారి, వివిధ మోర్చా నాయకులు రవికాంత్ రెడ్డి,అనిత,వినోద్,శంకర్,సురేందర్ రెడ్డి,శివ,రాజేష్,శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోలీ పండగ విశిష్టత

కల్తీ రసాయనాలతో తయారు చేసిన రంగులతో జాగ్రత్త

రాజేంద్ర నగర్,మార్చి24(ప్రభాత ఉదయం):23 మార్చి 2024 శనివారం రోజు రాత్రి కామధహనం జరుగుతుంది.25 సోమవారం రోజు హోలీ 'రంగుల పండగ' జరుపుకుంటారు.తెలుగు నెలల్లో చివరిది ఫాల్గుణ మాసం.హోలీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు.చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారు.భారతదేశంలోనే కాకుండా నేపాల్,బంగ్లాదేశ్ దేశాల్లో కూడా వైభవంగా జరుపుకుంటారు. వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను 'వసంతోత్సవం' పేరిట జరుపుకునేవారు.దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి.ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి.హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం.పురాణాలు ఏం చెబుతున్నాయి..లిహిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవుతుంది.ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు.ఇంకొందరు ఫాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు.దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు.మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి,తపోభంగం కలిగించాడు.తపో భంగంతో తీవ్ర

ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు.శాస్త్రీయ కారణాల వల్ల ఏం తెలుస్తోంది..?..శాస్త్రీయ కారణాల గురించి చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుంది.దీనివల్ల వైరల్ జ్వరం,జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి.కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన,నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది ఒక వాదన.కుంకుమ,పసుపు,బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు.తడి రంగుల కోసం,మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు,అది ఔషధ లక్షణాలు కలిగి ఉంటుంది.అందుకని సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషధముగా పనిచేస్తుందని అర్థం.విదేశాల్లో హోలీ వేడుకలు..భారతదేశ ప్రవాసులు:కాలచక్రంలో సంవత్సరాలు గడుస్తున్నకొద్ది ప్రవాసభారతీయులు ఉంటున్న చాలా ప్రాంతాలలో అనగా ఆఫ్రికా,ఉత్తర అమెరికాలో,ఐరోపా,దక్షిణ ఆసియాకు దగ్గర ఉన్న ప్రాంతాలలో హోలీ పండుగను ఘనంగా జరపుకుంటారు.కారణాలు ఏవైనా రంగుల పండుగ హోలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం.చిన్న,పెద్ద అనే తారతమ్యం లేకుండా స్నేహితులు,బంధువులతో ఎంతో ఆనందరంగా,ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారు.సహజ రంగులు ఆరోగ్యదాయకం...ప్రస్తుత కాలంలో కరోనా వైరస్ సెకండ్ వేవ్ విజ్రుంభన జరుగుతుంది.కెమికల్స్ లేని రంగులతో...మన పూర్వీకులు సూచించిన విధంగా సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవడం ఆరోగ్యదాయకం,వీలైనంత వరకు కరోనా వైరస్ ను దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తే అందరికీ మంచిది.ఈ పండగ అంటే అందిరికీ ఆనందమే కానీ స్వయం కృతాపరాధం వలన ఇబ్బందులు కొని తెచ్చుకుని మనవాళ్ళకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవడం చెప్పుకోదగిన సూచన, మనం ఆరోగ్యంగా ఉంటే రోజు పండగ.

హైదరాబాద్ చరిత్రను వక్రీకరించిన గత ప్రభుత్వాలు

ప్రతీ ఒక్క హిందువు చూడాల్సిన సినిమా "రజాకార్"
17 సెప్టెంబర్ తెలంగాణా విమోచన దినోత్సవ చరిత్ర ను వెలుగులోకి తెచ్చింది భారతీయ జనత పార్టీ
"నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
షాద్ నగర్ నియోజకవర్గం
తెలంగాణా విమోచనం కోసం అసువులు బాసిన వీరుల త్యాగం మరువలేనిది: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య

షాద్ నగర్,మార్చి 24(ప్రభాత ఉదయం):బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ సహకారంతో షాద్ నగర్ ఎస్ విసి రామకృష్ణ థియేటర్ లో "రజాకార్"సినిమా బిజెపి నాయకులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,దేపల్లి అశోక్ గౌడ్,నందిగామ వెంకటేష్ దేశ్ముఖ్,భూపాల చారి,వెంకటేష్ గుప్త,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్, మోటె శ్రీను,మల్చలం మురళి,హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...దాదాపు 90 సంవత్సరాల సుధీర్ఘ పోరాటం తర్వాత ఆగస్టు 15-1947 న భారతదేశానికి స్వాతంత్రం లభించి,భారతీయులందరూ సంబరాలు జరుపుకుంటుంటే తెలంగాణ చరిత్రలో చెరపలేని రక్తపు మరక రజాకార్ల దురాగతమని అన్నారు.తెలంగాణ మహిళలు,ప్రజలపై విచక్షణారాహిత్యంగా దాడులు జరిపారని,పేద ప్రజల సంపదను దోచుకుంటున్న సందర్భాలను రజాకార్ సినిమా లో కళ్ళకు కట్టినట్టు చూపించారాని అన్నారు.నిజాం నిరంకుశంత్వ రజాకార్లు పాకిస్తాన్ ముస్లింలతో కలిసి తెలంగాణను మొత్తం ముస్లిం లుగా మార్చాలకున్న సందర్భంలో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ,షేక్ బంధగి,రామ్ చందర్ లాంటి ఎంతో మంది పోరాటయోధులు అమరులయ్యారని,పోరాట యోధుల చరిత్ర తెలుసుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలో ఆపరేషన్ నిర్వహించి నిజం మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17 న హైద్రాబాద్ సంస్థానంకు విముక్తి లభించింది అని అన్నారు.ఆ పోరాట స్ఫూర్తియే తెలంగాణా ఏర్పాటుకు కారణమని అన్నారు.భవిష్యత్ తరాలకు కూడ తెలంగాణా గడ్డకు పోరాట స్ఫూర్తి ఉంది అని తెలియజేయడమే ఈ సినిమా ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.గత కాంగ్రేస్,కెసిఆర్ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ప్రభుత్వం చరిత్ర ను వక్రీకరించాయని,రజాకార్ల దురాగతాలను నేటి యువత కు తెలియకుండ చేశాయని అన్నారు.ప్రతీ ఒక్క హిందువు చూడాల్సిన సినిమా అని అన్నారు.తెలంగాణా విమోచన దినోత్సవ చరిత్ర ను వెలుగులోకి తీసుకొచ్చింది భారతీయ జనత పార్టీ అని,అదేవిదంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయం అని అన్నారు.నేటి యువత చరిత్ర ను తెలుసుకోవాలని,అమరవీరులను స్మరించుకోవాలని అన్నారు.అదేవిదంగా రజాకార్ సినిమా డైరెక్టర్ యాట సత్యనారాయణ కు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ...ఆనాడు తెలంగాణా విమోచనం కోసం అసువులు బాసిన వీరుల త్యాగం మరువలేనిదని అన్నారు.రజాకార్లు హిందూ మహిళలపై చేసిన దాడులను,ఆకృత్యలను రజాకార్ సినిమా లో కళ్ళకు కట్టినట్టు చూపించారని,ప్రతీ ఒక్క హిందువు చూడాలని,చరిత్ర ను తెలుసుకోవాలని అన్నారు.అదేవిదంగా సెప్టెంబర్ 17 న తెలంగాణా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్,మంగలి రమేష్,కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ సముచిత న్యాయం

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్‌పల్లి,మార్చి24 (ప్రభాత ఉదయం) కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకుడికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం గౌరవం ఉంటాయని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకుని ఇతర పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలను సైతం కలుపుకుని పార్టీ పటిష్ఠానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ కు చెందిన మహిళా నాయకురాలు నాగమణి ఆధ్వర్యంలో కెపిహెచ్బి డివిజన్ కి చెందిన గంగా శివకుమారి ప్రధాన కార్యదర్శి, పుష్పారాణి, సంధ్య మరియు వారి అనుచరులు 30 మంది మహిళలు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శహబండి రమేష్ సమక్షంలో బీజేపీ, బీఆర్ఎస్ కు చెందిన సుమారు వందమంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ బండిరమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఏ పార్టీకి లేని విధంగా 136 సంవత్సరాల ఘనచరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీలో పని చేయడం ప్రతి కార్యకర్త అదృష్టంగా భావించాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల కలయిక అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షతో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు అభినందనీయుల న్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. ఈ ఆరు గ్యారెంటీల్లోనూ మహిళలకు పెద్దపీట వేసేలా పథకాల రూపకల్పన జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వాటి ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు సీటును మొదటిసారిగా ఓ మహిళకు కేటాయించడం అభినందనీయమని బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, పుష్పారెడ్డి, కర్క పెంటయ్య, రాజేందర్, శివచౌదరి, అరుణ్, మధురి రాము తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మరోమారు మోడీ ప్రభుత్వం రావాలంటే బిజెపి పార్టీకి ఓటు వేయాలి

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్..
ఈటెల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి
పార్టీ శ్రేణులకు మాధవరం కాంతారావు పిలుపు

కూకట్‌పల్లి,మార్చి24 (ప్రభాత ఉదయం) కేంద్రంలో మరోసారి మోదీ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున బీజేపీలోకి వలసలు ఊపందుకున్నాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో అసెంబ్లీ కార్యాలయంలో ఆదివారం కూకట్ పల్లి అసెంబ్లీ ఫేతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భగవంత్ రెడ్డి పెద్ద ఎత్తున వారి అనుచరులతో మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన బీజేపీ పోలింగ్ బూత్ సమావేశంలో కాంతారావు మాట్లాడు తూ భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని, ఈసారి మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పోలింగ్ బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, ఇంటింటికీ గడప గడపకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి దేశానికి మరోసారి మోదీ నాయకత్వ అవసరాన్ని వివరించాలని బూత్ అధ్యక్షులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రదీప్ రావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బీజేపీ నాయకులు సురేందర్, సోమశేఖర్, వినోద్, రాము, అనీల్, సంతోష్, వచన్, అర్జున్, సూరిబాబు, సత్యనారాయణ, జగదీష్, చందు, ప్రవీణ్, జ్యోతి, లహరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

రంగారెడ్డి,మార్చి 24(ప్రభాత ఉదయం):హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ శశాంక జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్క చోట చేర్చే ఈ హోలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.రంగా రెడ్డి జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు.



సతీష్‌కు పార్టీ కండువాకప్పి స్వాగతిస్తున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి

మల్లురవి సమక్షంలో కాంగ్రేస్‌లో చేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ మాదిగ

హైదరాబాద్,మార్చి 24(ప్రభాత ఉదయం):హైదరాబాద్ లోని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీ డా.మల్లురవి నివాసంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు సతీష్ మాదిగ కాంగ్రేస్ పార్టీలో చేరారు.మల్లురవి నివాసంలో సతీష్ మాదిగతో సుదీర్ఘంగా చర్చలు జరిపి తనకు ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు.మల్లురవి అడిగిన వెంటనే సతీష్ మాదిగ సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రేస్ పార్టీలో చేరడానికి ఒప్పుకున్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోని ముఖ్య నాయకుల అందరితో మాట్లాడి డా. మల్లురవి సతీష్ మాదిగను కాంగ్రేస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా పేద బడుగు బలహీన వర్గాలను,మాదిగలను సంఘటితం చేసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ తో పాటు రాష్ట్రములో కాంగ్రేస్ పార్టీ ని గెలిపించడానికి కృషి చేస్తానని సతీష్ మాదిగ అన్నారు.ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మల్లురవి,సతీష్ మాదిగలు ముఖ్యమంత్రి ని కలవనున్నట్లు తెలిపారు.

కార్ చోడో.. హాత్ మిలావ్

కారు దిగిన ఖాజా అహ్మద్ ఇద్రిస్
కాంగ్రెస్ గూటికి ఫరుక్ నగర్ బీఆర్ఎస్ ఎంపీపీ
"ఎంపీపీ ఇద్రిస్" కు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన "ఎమ్మెల్యే శంకర్"

షాద్ నగర్,మార్చి24,(ప్రభాత ఉదయం):షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.ఫరూక్ నగర్ మండల ఎంపీపీ ఖాజా అహ్మద్ ఇద్రిస్ ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో ఇద్రిస్ తోపాటు ఆయన వెంట వచ్చిన సుమారు 100 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇద్రిస్ పార్టీలో చేరికతో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు జెడ్పిటిసిలు పి.వెంకట్రాంరెడ్డి,విశాల శ్రావణ్ రెడ్డిలు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు.తాజాగా మరో ఎంపీపీ కూడా పార్టీలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో బాగా బలం పుంజుకుంటుంది.అంతేకాదు మహబూబ్ నగర్ స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కూడా లాభం చేకూరి అంశంగా మారింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హోలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి: ఎస్సై చంద్రకాంత్

మానవపాడు, మార్చి 24 (ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని ప్రజలు యువకులు హోలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపు కోవాలని కోరుట రేపు జరుపుకునే హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువకులు హోలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు రసాయన కలర్స్ ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, ద్విచక్ర వాహనాలపై రష్ డ్రైవింగ్ చేయరాదని,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడప రాదుఅని అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలే మా బలం మా బలగం

జీవితాంతం ప్రజాసేవకే అంకితం...
చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి
డాక్టర్ రంజిత్ రెడ్డి, చల్లా నరసింహారెడ్డి
పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి,మార్చి24 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేమో బలం మా బలగమని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి, చల్లా నరసింహారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు హనీఫ్, హమీద్, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీష్, ఎండి యాకూబ్, నాగేష్, ఎం.శ్రీనివాస్, కే.ప్రశాంత్,సిహెచ్ రణధీర్, గౌతమ్, అరుణ్ కుమార్, వంశీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిళలు శ్రావణి, పార్వతి, కవిత తదితరులు పార్టీలో చేరారు. ఈ మేరకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పులపాలు చేసిందని, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నేను బాధ్యత తీసుకుంటానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతామని అన్నారు.

డీకే అరుణ ఆధ్వర్యంలో బాలానగర్ బీజేపీలోకి భారీగా చేరికలు

మహబూబ్ నగర్,మార్చి 24(ప్రభాత ఉదయం):పార్లమెంట్ ఎన్నికల వేళ మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో రాజకీయం రంజుగా సాగుతోంది.బీజేపీ అభ్యర్థి డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి.తాజాగా ఆదివారం జడ్చర్ల నియోజక వర్గం బాలానగర్ లో టిఆర్ఎస్ పార్టీ కి చెందిన సుమారు 30 మంది నాయకులు,కార్యకర్తలు అరుణమ్మ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.విరందరికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా స్వాగత్తించారు. బిజేపిలో చేరిన వారిలో యాదవ సంఘం మండల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్,మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మెన్, మాజీ వార్డ్ సభ్యులు గాండ్ల ప్రభాకర్,సూరారం మాజీ సర్పంచ్ పూడూరు లింగం,రంగాపురం రఘునాథ్ రెడ్డి,ఉల్కందకర్ మహేశ్వర్ జీ, నల్లవోతుల శ్రీకాంత్,సాటి నరేష్,భాగం రవి,భాగం శివ, బత్తుల శ్రీకాంత్ గౌడ్,భాగం శ్రీకాంత్,బంగూరి శ్రీశైలం,క.లక్ష్మి,సూరారం గ్రామస్తుడు సతీష్,పెద్దబాయి తాండకు చెందిన రవీందేర్ నాయక్ తో పాటు మరో 20 మంది ఉన్నారు.

దంతనూరు వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, మార్చి24(ప్రభాత ఉదయం) వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. ఆదివారం మదనపురం మండలం దంతనూరు గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును సందర్శించి, వైద్యులతో మాట్లాడి వివరాలను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల కాంగ్రెస్ నాయకులు కిరణ్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసంలో కిరణ్ జియంఆర్ పరామర్శించారు.

షాద్ నగర్ సమీపంలో ఆర్ టి సి బస్సులో భారీగా నగదు, వెండి సీజ్

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

షాద్ నగర్,మార్చి24(ప్రభాత ఉదయం):షాద్ నగర్ సమీపంలోని రాయికల్ టోల్ ప్లాజా వద్ద పోలీ దగ్గర పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఆర్టిసి బస్సులో ఏలాంటి పత్రాలు లేకుండా ఓ వ్యక్తి రూ.16,50 లక్షల నగదు,వెండి తరలిస్తుండగా సీజ్ చేశారు.వనపర్తి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో జయదేవ్ అనే యువకుడు అక్రమంగా తరలిస్తున్న నగదు వెండిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.